గౌరవనీయులైన న్యాయమూర్తి : జి. శ్రీదేవి

క్రిమినల్ పిటిషన్ నెం. 2126/2020

**ఉత్తర్వు:**

శిక్షర్హమైన నేరాలకు గాను ఐపిసి యొక్క సెక్షన్ 109తో చదువబడిన సెక్షన్లు 120-బి, 143, 147, 148, 323, 307, 302, 149ల కింద కేథేపల్లి పోలీసు స్టేషన్, నల్గొండ జిల్లా వారి ఫైలులో నమోదు కాబడిన నేరము నెం. 29/2020లో అరెస్టు కాబోయే సందర్భంలో ముందస్తు బెయిల్ ను మంజూరు చేయవలసినదిగా కోరుతూ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 యొక్క సెక్షన్ 438 కింద ఈ క్రిమినల్ పిటిషన్, పిటిషనర్/ఎ.4 చే దాఖలు చేయబడినది.

2. పిటిషనర్ కోసం హాజరువుతున్న గౌరవ న్యాయవాది, ప్రతివాది-రాష్ట్రం కోసం హాజరవుతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క వాదనలు విన్నాము మరియు రికార్డును పరిశీలించాము.

3. ప్రాసిక్యూషన్ వారు ఆరోపించినట్లుగా పిటిషనర్ ఏ నేరం చెయ్యలేదనియు మరియు అతని రాజకీయ శతృత్వం వలన నేరంలో అతను తప్పుగా ఇరుక్కున్నాడనియు పిటిషనర్/ ఎ.4 న్యాయవాది సమర్పించారు.నిందితునికి మరియు వాస్తవ-ఫిర్యాది కుటుంబానికి మధ్య పూర్వపు వివాదాలున్నాయనియు మరియు నేర స్థలం వద్ద ఎ-4 లేడనియు అతను ఇంకా సమర్పించారు. పిటిషనర్ చట్టాన్ని గౌరవించే ఒక పౌరుడనియు మరియు అతనిని ముందస్తు బెయిల్ పై విస్తరించే సందర్భంలో న్యాయస్థానం విధించబోయే ఏ షరతుకైనా కట్టుబడి ఉండడానికి అతను సిద్దంగా ఉన్నాడనియు పిటిషనర్ న్యాయవాది సమర్పించినారు.

4. పిటిషనర్/ఎ.4కు ముందస్తు బెయిల్ ను మంజూరు చేయడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్యతిరేకించారు.

5. రిమాండ్ నివేదిక ప్రకారం నిందితునిపై ఆరోపించబడిన నేరం యొక్క ఘోరమైన స్వభావం దృష్ట్యా మరియు నేరంలో పిటిషనర్/ఎ.4 యొక్క ప్రమేయం దృష్ట్యా, పిటిషనరుకు ముందస్తు బెయిల్ మంజూరు చెయ్యడానికి నేను మొగ్గు చూపలేదు మరియు ముందస్తు బెయిల్ కొరకు అతని అభ్యర్ధన నిరాకరించబడింది.

6. అయినప్పటికీ, ఈ రోజు నుండి మూడు (3) వారాల లోపున సంబంధిత న్యాయస్థానం ముందర పిటిషనర్/ఎ.4 లొంగిపోవాలనియు మరియు సాధారణ బెయిల్ కోసం ఒక దరఖాస్తును దాఖలు చేయవలెననియు ఆదేశించారు. అటువంటి దరఖాస్తు దాఖలు అయినప్పుడు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు ఇవ్వవలసిన నోటిస్ ఇచ్చిన తరువాత సంబంధిత న్యాయస్థానం దానిని చట్ట ప్రకారం పరిగణించాలి.

7. ఈ క్రిమినల్ పిటిషన్, పైన పేర్కొన్న ఆదేశాలతో కొట్టి వేయబడింది.

8. ఇతర దరఖాస్తులు, ఈ క్రిమినల్ పిటిషనులో పెండింగులో ఉంటే, అవి కూడా కొట్టివేయబడతాయి.

న్యాయమూర్తి జి. శ్రీ దేవి గారు

తేదీ.11.05.2020